నేటి దినపత్రిక
# సూర్య
16వ వసంతంలోకి
చిత్తూరు జిల్లా / తిరుపతి జిల్లా
శుక్రవారం 23, సెప్టెంబర్ 2022 పేజీలు : 08

# సీఎం జగన్ పర్యటనకు సర్వం సిద్ధం

- ముస్తాబైన బహిరంగ సభా వేదిక
- పకడ్బందీగా సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం
- సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ సీఎం ఎంపీలు, కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ



ముఖ్యమంత్రి సభా వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న లోకసభ ప్యానల్ స్పీకర్ మిథున్ రెడ్డి, కలెక్టర్ హరి నారాయణన్, ఎస్పి రిశాంత్ రెడ్డిత

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కుప్పం వేదికగా ఈ నెల 23 న శుక్రవారం నిర్వహిం చనున్న వైఎస్ఆర్ చేయూత మూడవ విడత నగదు జమ రాష్ట్ర స్థాయి కార్య క్రమ నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. ఈ మేరకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. హెలిప్యాడ్, అనిమిగానిపల్లి

మిగతా 2 లో

## వేద విజ్ఞానం సైన్స్‌లో నేటితరం అధ్యయనం చేయాలి



వివరాలు 8లో...











సమావేశంలో మాట్లాడుతున్న నరసింహ యాదవ్

## ఎన్టీఆర్ పేరు మార్చడం తగదు - నరసింహ యాదవ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పత్రిక విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇంత దారుణంగా వ్యవ హరించడం దారుణం, ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చిన పేర్లు మార్చే సంస్కృతి లేద న్నారు. శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి అసెంబ్లీలో ప్రజాసమస్యలు గురించి మాట్లాడకుండా వెటకారం చేయడం సిగ్గుచేటన్నారు, గోపాలన్న చేసిన అభివృద్ధి తప్ప మధుసూదన్ రెడ్డి వారగపెటిందేదో ప్రజలకు చెప్పాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రౌడీ యుజం పెచ్చు మీరిందని దీనిని అణచి వేయాలంటే తెలుగుదేశం పార్టీ సుధీర్ రెడ్డి శాసనసభ్యులుగా గెలవాలన్నరు, ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, రెడ్డివారి గురవారెడ్డి, గాలి మురళినాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాకారుడికి సైకిల్ విరాణం



ప్రత్యేక కళాకారుడుకు సైకిల్ విరాళంగా ఇస్తున్న దేవస్థానం చైర్మన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవా కార్య క్రమాల్లో భాగంగా ఈశ్వర్ అనే కళా కారుడికి సైకిల్‌ను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు చేతులు మీదగా అందించడం జరిగింది. ఈసందర్భం గా శ్రీకాళహస్తి పట్టణం హెల్పింగ్ హాండ్స్ సంస్థ చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి అలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేసి వారి చేతులు మీదగా కళాకారుడుకు సైకిల్‌ను అందజేశారు. గత 20 సంవత్సరములుగా సేవాభావంతో నిరుపేదలకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ అనేక రకాలుగా చేస్తున్న కృషి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అంజూరు శ్రీనివాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మునీర్ భాష, సభ్యులు గరికపాటి రమేష్ బాబు, న్యాయవాది రాజేశ్వరరావు, భాస్కర్ నాయుడు, కంఠ ఉదయ్ కుమార్, మొగరాల గణేష్, కోళ్లూరు హరి నాయుడు, నరసింహ, బాల గౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దహన క్రియలకు ఆర్థిక సహాయం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పేదవారు ఎవరైనా చనిపోతే వారి కష్టాన్ని మా కష్టంగా భావించి వారి బాధల్లో పాలు పంచుకొని సహాయంగా 10,000 పది వేలు రూపాయలు వారి కుటుంబానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కుమారుడు బియ్యపు ఆకర్ష రెడ్డి అందజేశారు. శ్రీకాళహస్తి పట్టణం 16 వార్డు ఏర్పేడు మండలం, మునలి పేడులో చనిపోయిన పేదవారు షేక్ షబ్బీర్, ప్రసన్న కుమార్ కుటుంబాలకు 10,000 పది వేలు రూపాయలు చొప్పున 20,000 ఇరవై వేలు దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేసి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## తెలుగు మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలుగా లంకెళ్ళ లలిత నియామకం

**చంద్రగిరి మేజర్ న్యూస్:** టిడిపి జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని సిఫార్సు మేరకు, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా తెలుగు మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలుగా లంకెళ్ళ లలితను నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "నాపై నమ్మకంతో పార్టీ నాయకత్వానికి సిఫార్సు చేసి బాధ్యతలు అప్పగించిన పులివర్తి నాని, ప్రధాన కార్యదర్శి ఎం.కోదండ యాదవ్ లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని మహిళల రక్షణకు, తెలుగుమహిళా విభాగం పటిష్టతకు నా వంతు కృషి చేస్తానని" లంకెళ్ళ లలిత హామీ ఇచ్చారు.



# సీఎం జగన్ పర్యటనకు సర్వం సిద్ధం

*(మొదటి పేజీయి తరువాయి )*

వద్ద జరుగు బహిరంగ సభ లోవై.ఎస్.ఆర్ చేయూత లబ్ధిదారులు, ప్రజలు బహిరంగ సభకు పెద్ద పాల్గొననున్నం దున పటిష్టంగా గ్యాలరీల నిర్వహణ, త్రాగునీటి సదుపాయం తదితర ఏర్పాట్లు, కుప్పం చెరువు వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు, హెలిప్యాడ్ వద్ద గ్రీన్ రూమ్‌తో పాటు బ్యారీకేడింగ్,ఇతరత్రా అన్ని సౌకర్యాలు నిర్మితం అయ్యాయి.

**బహిరంగ సభ వద్ద ఏర్పాట్ల పరిశీలన**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్లను గురువారం ఉదయం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె. నారాయణస్వామి, లోక్ సభ ప్యానెల్ స్పీకర్, రాజంపేట ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి, చిత్తూరు ఎంపీ యన్.రెడ్డెప్ప, ముఖ్యమంత్రి పర్యటన సమన్వయకర్త తలశిల రఘురామ్, కలెక్టరు యం. హరినారాయణన్,ఎస్పీ రిషాంత్ రెడ్డి, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, పలమనేరు ఎమ్మెల్యే యన్.వెంకటే గౌడ, ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్, జాయింట్ కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలిసి పరిశీలిం చారు. ఈకార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా బహిరంగ సభా వేదిక వద్ద ఎల్ఈడీ స్క్రీన్‌లు, బ్యారి కేడింగ్, పార్కింగ్, సీటింగ్, సభకు వచ్చే లబ్ధిదారులకు తాగునీటి వసతి, శానిటేషన్ తదితర సౌకర్యాల ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రులతో పాటు ఆర్‌డిఓ శివయ్య, పికె ఏం ఉడా ఛైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, రెస్కో ఛైర్మన్ సెంథిల్ కుమార్, కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా.సుధీర్, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వనిత, ఎంపిపి అశ్విని, జెడ్‌పిటిసి శరవణ, డిఆర్‌డిఏ, డ్వామా పిడిలు తులసి, చంద్రశేఖర్, సమగ్ర శిక్ష ఏ పి సి వెంకట రమణా రెడ్డి, డిఈఓ పురుషోత్తం, డిపిఓ లక్ష్మి, ఐసిడిఎస్ పిడి నాగ శైలజ, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. 3వ విడత వై.ఎస్.ఆర్ చేయూత ద్వారా రాష్ట్రంలోని 26,39,703 మంది మహిళలకు రూ.4,949.44 కోట్లు జిల్లాలో 1,00,685 మంది లబ్ధిదారులకు రూ.188.74 కోట్లు లబ్ధి పొందను న్నారు. జిల్లాలోలబ్ధిదారుల వివరాలు నియోజకవర్గాల వారీగా.. చిత్తూరు నియోజకవర్గానికి చెందిన 11,795 మంది మహిళలకు రూ.22.11 కోట్లు, గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన 13,140 మంది మహిళలకు రూ.24.63 కోట్లు, కుప్పం నియోజక వర్గానికి చెందిన 15,307 మంది మహిళలకు రూ.28.70 కోట్లు, నగరి నియోజకవర్గానికి చెందిన 9,790 మంది మహిళలకు రూ.18. 35 కోట్లు, పలమనేరు నియోజకవర్గానికి చెందిన 19,066 మంది. మహిళలకు రూ.35.74 కోట్లు, పుంగనూరు నియోజకవర్గానికి చెందిన 16,847 మంది. మహిళలకు రూ.31.58 కోట్లు. పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన 14,740 మంది మహిళలకు రూ.27.63 కోట్లు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు.



సీఎం జగన్ సభా వేదిక చర్చిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు

# అప్పలాయగుంటలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ





స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తున్న దృశ్యం

**తిరుపతి మేజర్ న్యూస్ :** అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, అర్చన చేపట్టారు. ఆ తరువాత యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం పవిత్ర సమర్పణ వేడుకగా జరిగింది. సాయంత్రం 6.45 నుండి యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ వెంకటశివ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బైండోవర్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో భాగంగా నియోజకవర్గం వచ్చినప్పుడు అధికార పార్టీ నాయకులు పార్టీ నాయకులపై కేసులు పెట్టి వారిని కోర్టులో జైలు శిక్ష అనుభవిస్తున్నగా వారిని కార్వేటినగరం తాసిల్దార్ కార్యాలయం వద్ద బైండోవర్ చేయడం జరిగింది వారిని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దగ్గరుండి పూచికత్తు మీద విడుదల చేయడం జరిగింది.. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ అఖండ విజయంతో గెలిచి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రంభ సెక్స్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కార్యదర్శి కార్యనిర్వాహక కార్యదర్శి జనార్దన్ రాజు, రైతు పార్లమెంట్ అధ్యక్షులు నాగేశ్వర రాజు, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పర్వేజ్, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ అక్కల తిరుమల నాథ్, బీసీ సెల్ నాయకులు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




తెలుగుదేశం పార్టీ నాయకులను బైండోవర్ చేస్తున్న దృశ్యం

సూర్య
శుక్రవారం,
23 సెప్టెంబర్ 2022

## తిరుమల మాడ వీధులు పరిశీలించిన టీటీడీ చీఫ్ విజిలెన్స్ అధికారి



మాట్లాడుతున్న తితిదే చీఫ్ విజిలెన్స్ అధికారి నరసింహ కిషోర్

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా బ్రహ్మోత్సవాలకు భద్రతను భక్తులకు కల్పిస్తున్నామని తితిదే చీఫ్ విజిలెన్స్ అధికారి నరసింహ కిషోర్ తెలిపారు. గురువారం ఉదయం శ్రీవారి ఆలయ మాడ వీధుల్లో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తితిదే విజిలెన్స్ సిబ్బందితో సహా 5 వేల మంది అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, కీలకమైన గరుడవాహన సేవ అక్టోబర్ 1న శనివారం నాడు వస్తుందన్నారు.గరుడసేవ లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. అసాంఘిక శక్తులు గ్యాలరీల్లోకి ప్రవేశించకుండా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయనున్నామన్నారు. గరుడ సేవ రోజునా కొండపై పార్కింగ్ నిండితే అలిపిరి వద్ద భక్తులు తమ వాహనాలను పార్క్ చేసుకోవాలని, 12 నుండి15 వేల వాహనాలకు మాత్రం కొండపైన పార్కింగ్ కు సౌకర్యమన్నారు.అక్టోబర్1 గరుడసేవ సందర్భంగా 30వ తేదీ మధ్యాహ్నం నుండి ద్విచక్రవాహనాలు తిరుమలకు నిలుపుదల చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఎన్టీఆర్ యూనివర్శిటీకి పేరు మార్చడం దురదృష్టం



మాట్లాడుతున్న సినీనటుడు తనికెళ్ళ భరణి, సినీ నిర్మాత అంబికా కృష్ణ

**తిరుమల, మేజర్‌న్యూస్:**ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును ఎందుకు మార్చారో అర్థం కావడంలేదని,నందమూరి తారకరామారావు కృషికి, పట్టుదలకు హెల్త్ యూనివర్సిటీ తార్కాణమని సినీ నిర్మాత అంబికా కృష్ణ అన్నారు.గురువారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ తీసుకొన్న నిర్ణయం చాలా బాధాకరమని,వైకాపా అభిమానులు కూడా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ నిర్ణయంపై మరోసారి సీఎం జగన్ పునరాలోచించాలని ఆయన సూచించారు. అలాగే తిరుమల శ్రీవారిని సినీ నటుడు తనికెళ్ళ భరణి కూడా దర్శించుకున్నారు.

## అమ్మవారి సేవలో తెలంగాణ ఎలక్షన్ కమిషనర్



అమ్మవారి దర్శించుకున్న తెలంగాణ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి

తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తెలంగాణ ఎలక్షన్ కమిషనర్ సి పార్థసారథి దర్శించుకున్నారు. గురువారం ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, సూపరింటెంట్ మధు, ఏఈ రామ్మోహన్, ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆగమ సలహాదారు శ్రీనివాస్ చార్యులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

- నగర మేయర్ అముద, కమిషనర్ అరుణ

**చిత్తూరు, కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** కొత్తగా ఉద్యోగ విధుల్లో చేరిన వారు చిత్తశుద్ధితో పనిచేయాలని నగర మేయర్ ఎస్ అముద చెప్పారు. నగరపాలక సంస్థలో ఎ. సుబ్రహ్మణ్యం రోడ్డు రోలర్ క్లీనర్ గా విధులు నిర్వహిస్తూ.. వైద్య కారణాలతో విధుల నుంచి రిటైర్ అయ్యారు. మెడికల్ ఇన్ వాలిడేషన్ కింద ఎ. సుబ్రహ్మణ్యం కుమారుడు ఎ.ఎస్.మునిచంద్రకు రోడ్డు రోలర్ క్లీనర్‌గా ఉద్యోగ నియామక పత్రాలను గురువారం మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణలు అందించారు. విధులపై అవగాహన పెంచుకొని, చక్కగా విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ఉమా మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



నూతనంగా విధుల్లో చేరినవారికి పత్రాన్ని అందజేస్తున్న నగర కమిషనర్ అరుణ, నగర మేయర్ అముద

# అంగన్వాడీ కేంద్రాలపై విజిలెన్స్ అధికారుల తనిఖీ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ డీజీ శంఖ బ్రత భాగ్చి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల వద్ద వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ఎలా అమలు చేస్తున్నారనేది తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తిరుపతి, చిత్తూరు జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె ఈశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి గురువారం నుండి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, శిశువులకు, బాలబాలికలకు ఉచితంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందచేసే ఆహారము, రేషన్, ఇతర పదార్థములు ఏ విధంగా పంపిణీ అవుతున్నాయి..? అని ఏమైనా లోటు పాట్లు అవక తవకలు ఉన్నాయా.? అనే విషయాలపై కూలంకషంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారి కె ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ తిరుపతి, ఏర్పేడు, వెదురుకుప్పం, పెనుమూరు మండలాలలోని అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, తమ పరిశీలనకు వచ్చిన విషయాలను ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం అని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలను, కొంతమంది గర్భిణీ స్త్రీలను, బాలింతలను, చిన్నపిల్లలను విచారించి వారికి అన్ని వస్తువులు అందుతున్నాయా లేదా అని తెలుసు కొన్నమన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల మీద, సంక్షేమ వసతి గృహాల మీద, ఆరోగ్య కేంద్రాల మీద, ప్రభుత్వ పథకాల అమలు మీద నిరంతరం పరిశీలన కొనసాగుతూనే ఉంటుంది అని చెప్పారు.



అంగన్వాడీ కేంద్రాలలోని పోషక పదార్థాలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు, అంగన్వాడి కేంద్రాల్లో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

## భవిష్యత్ తరాల కోసం సాంప్రదాయ ఆలయ శిల్పకళను సంరక్షించండి : టీటీడీ ఈఓ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** దేశ సంస్కృతి సంప్రదాయాలకు మూలస్తంభమైన శిల్పకళను సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించాలని టిటిడి ఈవో ఎ.వి.ధర్మారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. శ్రీ వేంకటేశ్వర సంప్రదాయ శిల్ప శిక్షణా సంస్థలో నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌లో గురువారం ఈవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఆలయ వాస్తు, చిత్రలేఖనం, శిల్పకళా విద్యార్థులు గొప్ప ప్రతిభ కనబరుస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థులు మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుండి శిల్పకళలో ప్రావీణ్యం పొందిన స్థపతులు తమ జ్ఞానాన్ని పంచుకోవడానికి, ఆలయ శిల్పకళ నైపుణ్యాలను విద్యార్థులకు అందించడానికి విచ్చేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఉపయోగపడే వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసిన టిటిడి జెఈవో సదా భార్గవిని ఈఓ అభినందించారు. ఈ రంగంలోని నిపుణులను తరచూ ఆహ్వానిస్తూ ఇలాంటి వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు. బర్డ్ ఆసుపత్రిలో రోగులకు శస్త్రచికిత్స చేసేందుకు ఆయా విభాగాల్లో నిపుణులైన ప్రముఖ వైద్యులను ఆహ్వానిస్తున్నామని, ఇదేతరహాలో ప్రముఖ స్థపతులు, కళాకారులను ఆహ్వానించి దేవాలయ నిర్మాణం, చిత్రలేఖనం, శిల్పకళలో విద్యార్థులకు మెళకువలు నేర్పించాలని కోరారు. అనంతరం సంప్రదాయ చిత్రలేఖనంలో మెళకువలు, వివిధ శిల్ప శాస్త్రాలలో ప్రతిమా లక్షణం వివరణ, ఏపి, తెలంగాణ రాష్ట్రాల్లోని ఆలయాల్లో శైవ, వైఖానస, శక్తి ఆగమాలలోని అంశాలపై ఉపన్యాసాలు చేసిన శేషబ్రహ్మం, డాక్టర్ పి.నాగేశ్వరరావు, సుందర రాజన్, బ్రహ్మచార్యులను ఈవో సత్కరించారు.




వర్క్ షాప్‌లో ప్రసంగిస్తున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి

**స్టాళ్లను సందర్శించిన ఈవో.....**

అంతకుముందు టిటిడి ఈవో స్టాళ్లను సందర్శించారు. అక్కడ అధ్యాపకులు, విద్యార్థులు రూపొందించిన రాతి, లోహం, సుధా, చెక్క విగ్రహాలు, వివిధ చిత్రలేఖనాలను తిలకించారు. కళాశాల అధ్యాపకుడు జి.సాగర్ డాట్ వర్క్ ఆర్ట్‌ను, సాంప్రదాయ కలంకారి కళలో ప్రావీణ్యం సంపాదించిన విద్యార్థి వెన్నెలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ నాగేశ్వరరావు, డిఈవో గోవిందరాజన్, ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూపిస్తాను సవాల్ విసిరారు.. పత్తాలేరు

- వస్తానంటే అడ్డుకొని దాక్కున్నారు
- ప్రెస్ క్లబ్‌లో మంత్రి రోజాపై జనసేన విమర్శలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** నగిరి అభివృద్ధిని చూపిస్తాను రండి అంటూ మంత్రి రోజా వేసిన సవాలుకు జనసేన కార్యకర్తలుగా ఆ అభివృద్ధిని చూద్దామని బయలుదేరుతుంటే పోలీసులతో హౌస్ అరెస్టులు చేయించారని మంత్రి రోజాపై జనసేన నాయకులు తమదైన శైలిలో విమర్శలకు దిగారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీర మహిళతో కలిసి జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడారు. పవన్ కళ్యాణ్‌పై మాజీ మంత్రి నాని, మంత్రి రోజా ఎప్పుడు విమర్శలకు దిగుతున్నారని, వారి విమర్శలను ఖండించిన జనసేన నాయకులపై మంత్రి రోజా నగిరిలో జరిగిన అభివృద్ధి చూపిస్తాను రండి అంటూ జనసేన నాయకులకు సవాల్ విసిరారన్నారు. తీరా బయలు దేరితే పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయించారని, శుక్రవారం తిరుపతికి వస్తున్న సీఎంను కలుస్తామని స్పష్టం చేశారు. వినతి ఇవ్వడానికి జనసేన నాయకులకు సీఎం అపాయింట్మెంట్ ఇవ్వాలని, లేనిపక్షంలో సీఎం పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకేపాటి సుభాషిణి, కీర్తన, విజయ రెడ్డి, సుమన్ రాయల్, ఆదికేశవ, మనోజ్, నవ్య పాల్గొన్నారు.



ప్రెస్ క్లబ్‌లో వీర మహిళతో కలిసి మాట్లాడుతున్న రాజారెడ్డి

# దశాబ్దాల ప్రజల సమస్యకు పరిష్కారం

## - ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి
## - రాయల చెరువు రోడ్డు రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** దశాబ్దాల ప్రజల సమస్యకు పరిష్కారం చూపామని రాయల్ చెరువు రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే భూమన ఉద్ఘటించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, రైల్వే విభాగం సంయుక్తంగా నిర్మించిన ఆర్.సి రోడ్ అండర్ రైల్వే బ్రిడ్జిని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, ఎంపి. మద్దిల గురుమూర్తి, కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణలు పాల్గొని గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ ఆర్.సి రోడ్ రైల్వే గేట్ వలన దశాబ్దాలుగా ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు పడ్డారన్నారు. అండర్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం తాము కూడా అనేక ఉద్యమాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నేటితో సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కోవిడ్ పరిస్థితులు, వరదలు వలన ఆలస్యం జరిగిన రైల్వేవారి భాగస్వామ్యంతో నగరపాలక సంస్థ నిర్వహణలో అండర్ బ్రిడ్జ్ నిర్మాణం చాలా చక్కగా జరిగిందని ఈ సందర్భంగా అధికారులను ఎమ్మెల్యే భూమన అభినందించారు. ఎం.పి. మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతి వాసులకు ఈ అండర్ బ్రిడ్జ్ నిర్మాణంతో చాలా వరకు ట్రాఫిక్ సమస్యలు తగ్గాయని, అదేవిధంగా ఎమ్మెల్యే భూమన చొరవతో, మునిసిపల్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో రేణిగుంట రోడ్ హిరోహోండ షోరూమ్ వద్ద కూడా అండర్ రైల్వే బ్రిడ్జ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ తిరుపతి ఎమ్మెల్యే, ఎం.పి కృషితో, రైల్వే వారి సహకారంతో ఆర్.సి.రోడ్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, అదేవిధంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు స్థానిక కార్పొరేటర్లు నరసింహాచారి, సులోచన, రత్నకుమారి, మోహన్ యాదవ్, మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, మునిరామిరెడ్డి, నరేంద్రనాథ్, మయాని శేఖర్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, ఆంజినేయులు, టౌన్ బ్యాంక్ చైర్మెన్ కేతం జయ చంద్ర రెడ్డి, నగరపాలక సంస్థ సూపర్డెంటెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, ఎం.ఈ చంద్రశేఖర్, డిఈ మహేష్, ఆరోగ్యాధికారి డాక్టర్ హరికృష్ణ, వైసిపి నాయకులు మాజీ జెడ్.పి.టి.సి వెంకటమునిరెడ్డి, మునిరామిరెడ్డి, జ్యోతిప్రకాష్, దేవదానం, దొరబాబు, తాళ్ళూరి ప్రసాద్, డిష్ చంధ్ర, అల్లా భక్ష్ తదితరులు పాల్గొన్నారు.


రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూమన, ఎంపీ గురుమూర్తి, శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, కమిషనర్, కార్పొరేటర్లు

# సీఎం సభకు డ్వాక్రా సంఘాలపై ఒత్తిళ్లు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** కుప్పంలో రేపు జరుగునున్న సీఎం ప్రోగ్రాంకు సంఘమిత్రాలు, డ్వాక్రా సంఘాలు రేపు సభకు రాకపోతే మీకు 18750 రూపాయలు మీరు ఒకవేళ రాకపోతే మీకు ఆ డబ్బులు రాదు. డ్వాక్రా సంఘాలను బెదిరిస్తున్న వాలంటీర్లు మరి వైసీపీ నాయకులు బెదిరిస్తున్నారని ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, మరియు టి ఆర్ ఆనంద్, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, కార్యదర్శి కిట్టు, మాట్లాడుతూ డోక్రా సంఘాలు అక్క చెల్లెమ్మలకు మీరు ఎలాంటి ఇబ్బందులకు గురు పెట్టిన భయపడద్దండి. మీకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మారుస్తున్నట్టు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ జగన్ మోహన్ రెడ్డి మీ ప్రభుత్వానికి అంత ధైర్యం ఉన్నచో కేంద్రం మెడలను వంచి ఒక యూనివర్సిటీ నిర్మించి మీ తండ్రిపేరు పెట్టుకోండి .మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన హెల్త్ యూనివర్సిటీ ఎన్టీఆర్ పేరుతోనే కొనసాగించాలని మీడియాతో మాట్లాడారు. నిన్నటి రోజు చిత్తూరుకి నారా చంద్రబాబునాయుడు రావడం ప్రజలు అధిక సంఖ్యలో రావడం చూసి ఎలక్షన్‌లో ఎక్కడ ఓడిపోతామని భయంతోనే జగన్ ప్రభుత్వం ఇలాంటి పనికిమాలిన నిర్ణయాలు తీసుకుంటుందని అనిల్ కుమార్ చౌదరి తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి

# రక్తదానం చేయండి.. ప్రాణాలు కాపాడండి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ధనాల్ కల్లా రక్తదానం మహా గొప్పదని ఇది ప్రాణ దానంతో సమానం అని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కృష్ణ తేజ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. రేణిగుంట రోడ్డు లోని చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్, ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సందర్భంగా చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన శిబిరంలో విద్యార్థులు భారీగా హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ పటేల్ మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక్కసారైనా రక్తదానం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం ద్వారా శరీరంలో మళ్లీ కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కర్ పటేల్ రక్తదానం చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ తిరుపతి ఇంచార్జ్ రవి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ రమేష్ కుమార్, మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ హెచ్ ఓడి డాక్టర్ జమీల్ భాష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంగల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.


చదలవాడ రమణమ్మ కాలేజీలో రక్తదానం చేస్తున్న దృశ్యం

# ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి

## - నగర కమిషనర్ డా. జె అరుణ


అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ అరుణ

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** వార్డు సచివాలయాల ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించాలని నగర కమిషనర్ డా. జె అరుణ అధికారులు, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. గురువారం ఉదయం కమిషనర్ నగరపాలక 22వ వార్డు సచివాలయం పరిధిలో తేనబండ, గంగాకాలనీ ఈ ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతున్న తీరును తనిఖీ చేసి, స్థానిక ప్రజలతో మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికుల ఆన్లైన్ హాజరు నమోదు తనిఖీ చేశారు. అనంతరం పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్లు, హౌసింగ్, పన్నుల వసూళ్ళు, నీటి సరఫరా, స్పందన ఫిర్యాదులు తదితర అంశాలపై నగరపాలక అధికారులు, వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. సీజనల్ వ్యాధులు నేపథ్యంలో వార్డు కార్యద ర్శులు, వాలంటీర్లు వారివారి క్లస్టర్ పరిధిలో ప్రతి నివాసాన్ని పరిశీలించాలని, డెంగ్యూ జ్వరా లపై అవగాహన కల్పించాలన్నారు. హౌసింగ్ సంబంధించి సరైన రిపోర్ట్స్ సమర్పించకపోవడం, ట్యాంకుల శుభ్రత పర్యవేక్షించకపోవడంపై వార్డు అమినిటీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. షోకాజ్ నోటీసు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కమిష నర్ గంగాకాలనీలో ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వేగంగా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధి కారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ హైరోడ్ లోని హోటల్ కింగ్ వంట గదులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, స్థానిక కార్పొరేటర్ గంగా, డీఈ రమణ, హౌసింగ్ ఏఈ శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, ఏఈ శ్రీలత, ఇతర అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# 13 మంది ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

## - 23 ఎర్రచందనం దుంగలు, గొడ్డళ్లు, ఆటో స్వాధీనం



మీడియా ముందు ఎర్రచందనం స్మగ్లర్ల వివరాలు వెల్లడిస్తున్న పోలీస్ అధికారులు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** మూడు వేర్వేరు సంఘటనల్లో ఒక ఎర్రచందనం స్మగ్లర్, 12 మంది అనుమానితులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ మేడా సుందర రావు తెలిపారు. టాస్క్ ఫోర్సు డీఐజీ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్పీ మేడా సుందరరావు అధ్వర్యంలో, డీఎస్పీ మురళీ ధర్ పర్యవేక్షణలో రిజర్వు ఇనస్పెక్టరు (ఎఆర్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన టీమ్‌లు బుధవారం కూంబింగ్ చేపట్టారన్నారు. ఒక టీమ్ బాకారాపేట ఘాట్, భీమ వరం ఫారెస్టు ప్రాంతంలో కూంబింగ్ చేస్తుండగా, చామల ఈస్ట్ బీట్ నాంచారమ్మ చెరువు దగ్గర గురు వారం కొందరు స్మగ్లర్లు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని చుట్టు ముట్టగా వారు దుంగలను పడేసి పారిపోయినట్లు తెలిపారు. అయితే తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన అరుణ్ కుమార్ (38) అనే స్మగ్లర్ ను పట్టుకున్నట్లు చెప్పారు. అక్కడ 9ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా గురువారం తెల్లవారుజామున మరో టీమ్ బాలపల్లి రేంజ్ కంగిమడుగు వద్ద కూంబింగ్ చేపట్టారు. ఆ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలు మోసుకొని వెళ్తున్న వారిని టాస్క్ ఫోర్స్ పట్టుకునే ప్రయత్నం చేయగా దుంగలను పడేసి పరారయ్యారున్నారు. ఆప్రాంతంలో 14ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరొక టీమ్ శ్రీకాళహస్తి మండలం వల్లం సెక్షన్, మేల్చూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. అక్కడ ఆటో కంటపడడంతో టాస్క్ ఫోర్సు అధికారులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారని తెలిపారు. వీరివద్ద ఇనుప గొడ్డళ్లు, అడవిలో ఉపయోగించుకునే వస్తువులు కలిగిన రెండు షోల్డర్ బ్యాగ్ లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో తొల్లేటి సుదర్శన్, యాకసిరి ప్రసాద్, ఎల్లంచెట్టి చెంచయ్య, కువ్వకుల మారయ్య, తుపాకుల హరికృష్ణ, పట్రా నాగరాజు, దొబ్బరం గోపి, తుపాకుల శ్రీను, మల్లెంపల్లి శివ, ఈగల వెంకటేష్, కువ్వకుల మురుగయ్య, బండి శ్రీనివాసులు ఉన్నారు. వీరు శ్రీకాళహస్తి సమీపంలోని మండలాలకు చెందిన వారుగా గుర్తించినట్లు తెలిపారు. మూడు నేరాలకు సంబంధించి 13మంది స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 23ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులను నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మొత్తం ఎర్రచందనం దుంగలు 454.2కిలోలు ఉండగా, వీటి విలువు రూ.50లక్షలని తెలిపారు. ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లు ను పట్టుకోవడం లో ప్రత్యేక ప్రతిభను కనబరిచిన సిబ్బందిని ఆయన అభినందిస్తూ రివార్డులను ప్రకటించారు.


అధికారులతో కలిసి ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న ఎస్పీ మేడా సుందర రావు

సూర్య

శుక్రవారం,
23 సెప్టెంబర్ 2022

# శిథిలావస్థలో పశుసంవర్ధక ఏడీ కార్యాలయం



పెచ్చులూడుతున్న పశుసంవర్ధక ఏడి కార్యాలయం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండల పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుల కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. పై కప్పు పిచ్చులూడి పడుతోంది. వర్షం వస్తే వర్షపు నీరు అంతా గదిలోకి ప్రవేశించి విలువైన మందులు, పరికరాలు తడిసిపోతున్నాయి. వర్షం వస్తే సామాగ్రిని భద్రపరచడానికి సిబ్బంది పడరాన్ని పాట్లు పడుతున్నారు. చికిత్స కోసం అధిక సంఖ్యలో పశువులు వస్తే కట్టేయడానికి చోటు ఉండదు. తమ పశువులను నిల్వ ఉండిన బురదలోనే ఉంచి వైద్యం చేపించుకుంటున్నామని పాడి రైతులు వాపోతున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఏడి కార్యాలయానికి నూతన భవన వసతులు కల్పించి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఎంఈఓ పదోన్నతుల్లో రిజర్వేషన్లు

# సక్రమంగా అమలు చేయాలి




ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తి

**మంగళం, మేజర్‌న్యూస్:** విద్యాశాఖలో త్వరలో జరగనున్న ఎంఈఓ గ్రేడ్ 2 హెచ్ఎం పదోన్నతులలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు కొత్తకోట రామ్మూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం తిరుపతి అంబేద్కర్ భవన్లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో రామ్మూర్తి మాట్లాడుతూ నూతనంగా ఎంఈఓ పోస్టులు మంజూరు చేసినందున రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పక్కాగా అమలు చేయాలన్నారు. ఎంఈఓ గ్రేడ్ 2 హెచ్ఎం పదోన్నతుల కోసం ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో అందుబాటులో ఉన్న సీనియార్టీ జాబితాలలో ఎస్సీ, ఎస్టీ రోస్టర్ పాయింట్లును పేర్కొనడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రమోషన్‌లకు సంబంధించిన రోస్టర్ పాయింట్స్ రిజిస్టర్ అన్ని జిల్లాల్లో కచ్చితంగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు తగిన ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. అలాగే టీచర్ల పదోన్నతుల బదిలీలకు షెడ్యూలు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మునిరత్నం, జగదీష్, కుప్పయ్య, సుధాకర్, జయరాం, గురుస్వామి పాల్గొన్నారు.

# సమతా సైనిక్ దళ్‌ను జయప్రదం చేయండి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఈనెల 24న ఎస్వీయూ శ్రీనివాస్ ఆడిటోరియంలో నిర్వహించే సమత సైనిక్ దళ్ దినోత్సవం జయప్రదం చేయాలని తిరుపతి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప కోరారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ సిద్ధాంతానికి, తాత్విక ఆలోచన విధానానికి ప్రతిరూపంగా ఇండియన్ ఆర్మీ లోని మహర్ రెజిమెంట్ నుండి పదవి విరమణ పొందిన మహర్ సైనికులతో 1924 సెప్టెంబర్ 23న ఏర్పాటు చేసిన సమతా సైనిక్ దళ్ నేటికీ 97 ఏళ్లు పూర్తిచేసుకుని 98 ఏటా అడుగుపెడుతున్న సందర్భంగా ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్, జాతీయ కన్వీనర్ దిగాంబార్ కాంబ్లీ హాజరవుతారన్నారు. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ముందుగా అంబేద్కర్ భవనం నుండి ఎస్వీయు వరకు నీలి కవాతు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రామ్మూర్తి, గజేంద్ర, చిరంజీవి, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ

# పేరు మార్పు ఖండిస్తున్నాం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి నేటి వరకు ఐదు కోట్ల మంది ఆంధ్ర ప్రజలను ముప్పుతిప్పలు పెడుతూ, కంటి మీద కునుకు లేకుండా, ప్రతిరోజు ఏవేవో పనికి మాలినవి అమలులోకి తీసుకొచ్చి ప్రజల దృష్టి మరల్చ డానికి ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం పై చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు విరుచుకుపడ్డారు. గురువారం రామచంద్రాపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం విరమించుకోవాలని, కోట్లాది తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ భారత దేశంలోనే తొలిసారిగా 1986లో హెల్త్ యూనివర్సిటీని స్థాపించారని, ఆయన సేవలకు గుర్తుగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో ఎన్టీఆర్ మరణం తరువాత 1998 సంవత్సరంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా నామకరణం చేశారని ఆయన గుర్తు చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరపున చినబాబు డిమాండ్ చేసారు.

# తొట్టంబేడు మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

## - గాలి చలపతి నాయుడు



బాదుడే బాదుడు కార్యక్రమంలో గాలి చలపతి నాయుడు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం పెద్ద కనపర్తి పంచాయతీలో బాదుడే బాదుడు కార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలు మేరకు రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు అధ్యక్షతన బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పెరిగినటువంటి నిత్యావసరాలు ధరలు గత ప్రభుత్వంలో ఉన్నటువంటి ధరలు ఇప్పటి ప్రభుత్వంలోని ధరల వ్యత్యాసాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న సమయంలో ఈ పంచాయతీలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్న జెసిబిలు, కొక్లైన్లు, ట్రిప్పర్లుతో రాత్రనక పగులనక ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా రైతులకు మోటార్లు లోడేస్తున్న రైతులు అడుక్కున్న పట్టించుకునే నాధుడే లేడు అని కనపర్తి ప్రజలు నాయకులు వద్ద వాపోయారు. ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నాం అని, హెల్త్ యూనివర్సిటీకి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి యుగ పురుషుడు డాక్టర్ నందమూరి తారక రామారావు పేరు తొలగించడం ఎంతవరకు సమంజసమని, ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో చలపతి, శంకర్ నాయుడు, మాజీ సర్పంచ్ చలపతి, రమాదేవి, బత్తెమ్మ, సుబ్బాచారి, రమణయ్య, శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయండి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో అమలవుతున్న నాడు-నేడు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని మండల ఇన్చార్జి విద్యాశాఖాధికారి కృష్ణ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో సమావేశ మందిరంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఇంజనీరింగ్ అసిస్టెం ట్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా మంజూరైన నిధులతో అవసరమైన వస్తువులు మాత్రమే కొనుగోలు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం ఎంపీడీవో శివయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎన్ని పాఠశాలలు నాడు నేడు కూలింగ్ అయ్యాయని ఆయన అడిగారు. దీంతో స్పందించి ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో 23 పాఠశాలలో, జూనియర్ కళాశాలలో నాడు నేడు పనులు జరుగుతున్నాయని తెలిపారు. నాడు నేడు పనుల్లో నాణ్యత తో పాటు అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి ఉండాలని ఎంపీడీవో అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో శివయ్య

# రక్తదానంతో మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రక్తదానంతో ప్రాణపాయ స్థితిలో ఉన్న మరొకరి ప్రాణాలు కాపాడవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి తెలిపారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్విమ్స్ సహకారంతో ఎన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయ



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

కర్త ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు కార్వేటినగరంలోని యువత రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినా ఎంపీపీ లతా బాలాజీ, వైసీపీ నాయకులు ధనంజయవర్మ, ప్రిన్సిపాల్ ఎస్.విజయులు రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఎటువంటి నష్టం ఉండదని, రక్త దాతల నుండి సేకరించినా రక్తాన్ని ప్రాణపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడాటానికి వీలౌందుని తెలిపారు. అనుకోని ప్రమాదాల భారిన పడినప్పుడు చాలా మంది రక్తం అందక చనిపోతుంటారని , అలాంటి వారికి రక్తం చాలా అవసరమని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులు, కార్వేటినగరంలోని యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సుమారు 35 మంది విద్యార్థులు రక్త దానం చేశారు. కార్యక్రమంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంకు వైద్యులు డాక్టర్ సురేష్ బాబు, వారి సిబ్బంది, ఎన్టీవో దొరస్వామి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ సుబ్రమణ్యం ఆచారి, డాక్టర్ సీఎన్ లత, డాక్టర్ వెంకటేశన్, డాక్టర్ బాబు, కార్తీక్, రాజశేఖర్, విష్ణుప్రియ, మణిగండ, లావణ్య, భార్గవి, జేకేసి లోకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం మండలంలో ఇదేనా స్వచ్ఛభారత్!

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మండలం లోని తిమ్మరాజు పల్లి దగ్గర ప్రధాన రహదారిలో పాఠశాల పక్కనే ఆహ్వానం పలుకుతున్న కుళ్లిన వ్యర్థాలు, చెత్త. మురికి నీటి కుంటలు, ఎన్నిసార్లు పంచాయతీ అధికారులకు మండల స్థాయి అధికారులకు తెలియపరిచిన



తిమ్మరాజు పల్లి దగ్గర ప్రధాన రహదారిలో పాఠశాల పక్కన ఆహ్వానం పలుకుతున్న కుళ్ళిన వేదపదార్థాలు, చెత్త, మురికి నీరు

స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ అభివృద్ధి సదస్సులు నిర్వహించిన ఫలితం కనిపించలేదని పూర్తిస్థాయిలో అధికారులు విఫలమయ్యారని మండల ప్రజలు వాపోతున్నారు. రానున్న వర్షాకాలంలో కుళ్ళిన వ్యర్థాలు, మురికి నీటి వల్ల అంటువ్యాధులు విజృంభించవచ్చునని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే మండలంలో పలు గ్రామాలలో డెంగ్యూ జ్వరాలతో మండల ప్రజలబాధపడుతున్నారని, ఈనెల 14వ తేదీ నుండి ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్న మండలంలో స్వచ్ఛత హై సేవ కనపడలేదు.మండలంలో ఏ ఒక్కచోట కూడా ఇప్పటివరకు ప్రారంభం కానీ స్వచ్ఛభారత్ అని, ఇదేనా ప్రభుత్వాలు చేసే స్వచ్ఛభారత్ అని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. ఇకనైనా పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలలో పరిశుభ్రత, మంచినీటి విషయాలలో నిబద్ధత చూపాలని ప్రజలు వాపుతున్నారు.



చిన్నారులకు ఐరన్ సిరప్ తాగిస్తున్న చంద్రకళ

## చిన్నారులకు ఐరన్ సిరప్‌లు తప్పనిసరి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సి.కె.పురం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు గురువారం ఐరన్ సిరప్పులను తాగించారు. ఐరన్ సిరప్ తాగడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. చిన్నారులు ఐరన్ శాతాన్ని పెంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ పుష్ప, ఆశా వర్కర్ ఎం చంద్రకళ పాల్గొన్నారు.

## 25న 10 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఈనెల 25వ తేదీ ఆదివారం మండలంలోని కమ్మ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేణిగుంట తాసిల్దార్ శివప్రసాద్, జి పాల్యం విఆర్‌ఓ నెన్నూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మాతృత్వ హాస్పిటల్ వారి సహకారంతో పది సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వీఆర్వో నెన్నూరు చంద్రశేఖర్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరానికి తిరుపతి నుండి డాక్టర్ మాధవి ప్రసాద్ రానున్నట్లు తెలియజేశారు. ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలకు ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని తల్లితండ్రులు 10 సంవత్సరాల వయసు లోపల గల పిల్లలను వైద్య శిబిరానికి తీసుకుని వచ్చి తమ పిల్లల యొక్క ఆరోగ్య సమస్యలను తెలుసుకోవలసిందిగా కోరారు.

## అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న


అన్నదానం చేపడుతున్న బొల్లినేని దంపతులు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథ నాయుడు ఆయన అంగడి వద్ద నిత్య అన్నదాన కార్యక్రమం ఇరువురు దంపతులు రోజు చేపడుతున్నారు. అది స్వీకరించిన పేద ప్రజలు మీ ఇరువురి దంపతులకు శ్రీకాళహస్తి ఈశ్వర కృపాకటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించుచు న్నారు.

## సూర్య వార్తకు.. స్పందన..
## విద్యుత్ లైన్ల మరమ్మతు చేపడుతున్న విద్యుత్ అధికారులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రమాదకరంగా మారిన 11 కె.వి విద్యుత్ తీగలు ఈ శీర్షికకు స్పందించి విద్యుత్ శాఖ అధికారులు గురువారం మండలంలోని చార్వగాని పల్లి పంచాయతీ పరిధిలోని కార కాంపల్లి గ్రామంలో ఓ రైతు మామిడితోటలో చేతికందే ఎత్తులో 11 కేవీ విద్యుత్ వైర్లను మరమ్మతు పనులు చేపట్టారు. ఈ మరమ్మతు పనులను లైన్ ఇన్స్పెక్టర్లు ప్రభాకర, పద్మనాభం నాయుడు పర్యవేక్షణలో నూతనంగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి లూప్ లైన్ మరమ్మతు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు లైన్మెన్ రమేష్, రవి, జూనియర్ లైన్మెన్ నవీన్, కుమార్, అంకుష్, ప్రకాష్, స్థానిక రైతు దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మామిడి తోటలో నూతన విద్యుత్స్తంభాన్ని చేస్తున్న దృశ్యం

## లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై చంద్రగిరి మండల పరిధిలో గురువారం వేకువజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న లారీని కర్ణాటక ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం, లారీ వెనుక భాగం పూర్తిగా దెబ్బతింది. బస్సులోని కొందరు ప్రయాణికులు స్వల్పగాయాలతో బయట పడ్డారు. వారిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదం గురించి విచారించిన చంద్రగిరి పోలీసులు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


ప్రమాదంలో దెబ్బ తిన్న రెండు వాహనాలు

# విదేశీ వ్యవహారాలు వదిలి విలేజ్ రాజకీయాలు చేయడం తగదు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విదేశీ వ్యవహారాల సలహాదారు జ్ఞానేంద్ర రెడ్డి విదేశీ వ్యవహారాలు వదిలి విలేజ్ వ్యవహారాల రాజకీయాలు చేయడం తగదని పెనుమూరు మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు కృష్ణారెడ్డి ఆరోపించారు. గురువారం చిత్తూరు ప్రెస్ క్లబ్లో పెనుమూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ విదేశీ వ్యవహారాల సలహాదారుగా ఉన్న జ్ఞానేంద్ర రెడ్డి మేథ మదనం పేరు తో డిప్యూటీ సీఎం నారాయణస్వామి పై వ్యతిరేకంగా గ్రూప్ రాజకీయాలు చేస్తుండడం తగదన్నారు. నిజాయితీకి మారుపేరైన నారాయణస్వామి పై విమర్శలు చేస్తే ఊరుకోమన్నారు . వైఎస్ఆర్సిపి నాయకులు భాస్కర్ రెడ్డికి లివర్ సమస్యతో మధురైలో చికిత్స చేసుకున్నారని వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి 5 లక్షల 70 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించారన్నారు . ప్రజా సేవ చేస్తున్న ఎటువంటి మచ్చలేని తమ నాయకుడు నారాయణస్వామి పై విమర్శలు చేసే అర్హత ఆయనకు లేదన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో గత 30 సంవత్సరాల లేని అభివృద్ధి మూడు సంవత్స రాలలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆధ్వర్యంలో రోడ్లు, ఆసుపత్రి, ఆలయాలు, పాఠశాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి ఎప్పుడూ తన ముందు ఉంటానని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనించి అందించిన ఆర్థిక సాయం ద్వారా తమకు అప్పుల బాధ నుండి ఉపశమనం కలిగిందని భాస్కర్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు సీఎం నారాయణ స్వామికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో శాతంభాకం జయ చంద్ర రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, రాజారెడ్డి, బాలచంద్రారెడ్డి, త్యాగరాజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పెనుమూరు వైసిపి మండల నాయకులు

### లక్ష్మీనారాయణను హత్య కేసులో
# నిందితులను అరెస్టు చేయండి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కోరమేనుగుంట ఎస్టీ కాలనీకి చెందిన గిరిజన యువకుడు కత్తి లక్ష్మీనారాయణను ఈనెల 11వ తేదీన హత్య చేశారని, ఈ హత్యకు కారకులైన వారిని ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని ఏపీ యానాదుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కేసి. పెంచలయ్య అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. లక్ష్మీనారాయణను గుర్తుతెలియని వారు చంపి సమీపంలోని చెరువులో పడేశారని, దీనిపై తిరుచానూరు పోలీస్ స్టేషన్లో 13వ తేదీ కేసు నమోదు చేశారన్నారు. లక్ష్మీనారాయణ హత్యకు కారకులైన కొంతమంది అనుమానితుల పేర్లను బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు చెప్పిన పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికే పోలీసు అధికారులకు పలుమార్లు కలసి విజ్ఞప్తి చేశామన్నారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన తమ గూడు పట్టించుకోకపోవడం లేదని లక్ష్మీనారాయణ అక్క ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి స్పందించి తమకు న్యాయం చేయాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు హత్యకు కారణమైన వారిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యానాదుల సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, శ్రీనివాసులు, కళావతి, బాధితుడి అక్క కవిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ప్రెస్ క్లబ్లో మాట్లాడుతున్న యానాది సంఘం నేత పెంచలయ్య, తదితరులు

# నాడు నేడు పనులను వేగవంతం చేయాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దేవళంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను గురువారం నీటిపారుదల శాఖ డి ఈ చంద్రశేఖర్ పరిశీలించారు. నాడు నేడు పథకం ద్వారా జరుగుతున్న మరుగుదొడ్లు, వంటగది, అదనపు తరగతి గదులు నిర్మాణాలను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు సుంద రేష్, ఎంపీటీసీ కొత్తపల్లి భాస్కర్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఉమాపతి, ఇరిగేషన్ ఏఈ మంజులలు ఉన్నారు.


పనులను పరిశీలిస్తున్న డి ఈ చంద్రశేఖర్

# 2న భూ హక్కు పత్రాలు పంపిణీకి సిద్ధం కావాలి : కలెక్టర్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** జిల్లాలో స్పందన వినతులకు సంబంధించి పరిష్కారం నిర్ణీత సమయం లోపు చేసి, పరిష్కార అనంతరం సంబంధిత అధికారి అర్జీదారునితో కలిసిన సెల్ఫీ ఫోటో స్పందన పోర్టల్‌లో అప్ లోడ్ చేయాలని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి సమీర్ శర్మ అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్, జేసి డి కే బాలాజీ సంబందిత అధికారులతో హాజరయ్యారు. కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమై స్పందన వినతులను ఆమోదించినప్పుడు అర్జీదారునికి మెసేజ్ అందేలా స్పందన పోర్టల్ లో సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. అర్జీలను సకాలంలో పరిష్కరించి బియాండ్ ఎస్.ఎల్.ఏ కి వెళ్ళకుండా చర్యలు చేపట్టాలన్నారు. గడప గడప కు మన ప్రభుత్వంకి సంబంధించిన పూర్తి స్థాయి అంచనాలు, ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయడానికి పోర్టల్ లో ఆన్లైన్లో పూర్తి స్థాయిలో చేయాలని తెలిపారు. జిల్లాలో నేటి వరకు 367 పనులకు సంబంధించిన ప్రతిపాదనలకు 112 పనులకు పరిపాలన అనుమతులు ఇచ్చామని, వాటి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది పెండింగ్ ప్రొబేషన్ డిక్లరేషన్ ల ప్రతిపాదనలు ఉంటే పూర్తి చేయాలని సంబంధిత డిఆర్ఓ లు, ప్రన్ నంబర్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్న తోడు ఆరవ విడత డిసెంబర్ లో ఉంటుందనీ తెలిపారు. నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో స్టేజి కన్వర్షన్ మీద


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి

ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉందని తెలిపారు. ఇంకా ప్రారంభం కాని, పునాది స్థాయి కన్నా కింద ఉన్న ఇళ్ళ మీద ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంటి నిర్మాణాలకు ఎస్ హెచ్ జి లోన్లు 35000 సకాలంలో అందించాలని, వాటిలో ఎలక్ట్రిసిటీ డ్రైనేజ్, వాటర్ సప్లై తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఆప్షన్ 3 కింద ఉన్న ఇళ్లకు పెద్ద లేఅవుట్ లకు కాంట్రాక్టర్ లతో త్వరిత గతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన మిగిలిపోయిన లబ్ది దారులకు కొత్త ఇళ్ల మంజూరు కొరకు లబ్దిదారుల వివరాలను అక్టోబర్ లోపు ఆన్లైన్లో అప్లోడ్ చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు, హౌసింగ్ ప్రత్యేక అధికారి రామచంద్రా రెడ్డి, హౌసింగ్ పిడి, జిల్లా ప్లానింగ్, స్టాటిస్టికల్ అశోక్ కుమార్, ఏడి సర్వే జయరాజు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ గ్రామ వార్డు సచివాలయలు జగదీష్, డి ఎల్ డి ఓ సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్ష

**తిరుపతి, రేణిగుంట రూరల్ మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కుప్పం పర్యటన నిమిత్తం ఈనెల 23వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక విమానంలో రేణిగుంట కి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. అనంతరం ప్రత్యేక హెలికాప్టర్లో బయలుదేరి కుప్పంలో చేయూత కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి రేణిగుంట విమానం చేరుకొని విజయవాడకు వెళ్తారని జిల్లా కలెక్టర్ ఏఎస్ఎల్ ముందస్తు బాధ్యత ఏర్పాట్లు అధికారులతో సమక్ష నిర్వహించారు. గురువారం రేణిగుంట విమానాశ్రయం లో ఏర్పాటు చేసిన ఏఎస్ఎల్ సమావేశంలో జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి, జెసి డీకే బాలాజీ, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలితో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ స్పెషలిస్ట్ డాక్టర్లు, అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, నారాయణాద్రి హాస్పిటల్ ను సేఫ్ హౌస్ గా ఏర్పాటు చేసుకోవాలని అప్రమత్తంగా ఉండాలని, ఫైర్ డిపార్ట్మెంట్ వారు ఫైర్ ఫైటింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీకాళహస్తి రామారావు, ఏర్పోర్ట్ డైరెక్టర్ రాజ్ కిషోర్, సి ఎస్ ఓ రాజశేఖర్, డిప్యూటీ కమాండెంట్ శుక్లా, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, జిల్లా ఫైర్ అధికారి రమనయ్య, ఆర్డీవో శ్రీకాళహస్తి రామారావు, డిఎస్పీ లు రామచంద్రయ్య, చంద్ర శేఖర్, మునిసిపల్ ఈ ఈ చంద్ర శేఖర్, రేణిగుంట తహసిల్దార్ శివ ప్రసాద్


ముఖ్యమంత్రి భద్రత ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగం

తదితరులు పాల్గొన్నారు.

**శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్, ఈవో....**

కరకంబాడి మార్గం నుండి లీలామహల్ సర్కిల్ మీదుగా కపిలతీర్థం రోడ్డులోని వాసవి భవన్ వరకు నిర్మిస్తున్న శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ నిర్మాణ పనులను టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. మున్సిపల్, టిటిడి ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణపనులు చేస్తున్న ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధులకు ఈవో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెఈవో వీరబ్రహ్మం, జాయింట్ కలెక్టర్ బాలాజి, మున్సిపల్ కమిషనర్ కుమారి అనుపమ అంజలి, టిటిడి చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఇ మోహన్, ఆఫ్కాన్ సంస్థ మేనేజర్ రంగస్వామి పలువురు అదనపు ఎస్పీలు, డిఎస్పీలు పాల్గొన్నారు.

# తుగ్లక్ పాలనకు అంతం ఆసన్నమైంది

## - నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టి బాబు నాయుడు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తుగ్లక్ పాలనకు చరమగీతం పాడే సమయం దగ్గర పడిందని నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టి బాబు నాయుడు అన్నారు గురువారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చడం పై నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి రాక్షస


మండల ఇంచార్జ్ భీమనేని చిట్టిబాబు, తెలుగుదేశం నాయకులు నందమూరి తారక రామారావు గ్రహానికి పాలాభిషేకం

మనస్తత్వం కలిగిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేదని ఇలాంటి ముఖ్యమంత్రి దొరకడం మన దౌర్భాగ్యం అని ఎదుటివారి మనోభావాలు దెబ్బతీసి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఇది ఎంతోకాలం నిలవదు అని ఇటువంటి ప్రభుత్వాన్ని త్వరలో గద్దె దింపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎన్నికల ముందు ఎన్టీఆర్ ఏ ఒక్కరు మనిషికి కాదు మన ఆంధ్రుల సొత్తు అని ఎన్నికల్లో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చాక యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి వాళ్ళ నాన్న పేరు పెట్టుకోవడం తోనే ఆయన పిచ్చి ఏ స్థాయిలో ఉందో ప్రజలకు అర్థం అయిందని దీని ఫలితం త్వరలోనే ప్రజలు చూపిస్తారని ఎన్టీఆర్ పేద ప్రజల కోసం ఎన్నో పథకాల తెచ్చారని రెండు రూపాయల కిలో బియ్యం తిరుమలలో నిత్య అన్నదాన పథకం మండల వ్యక్తీకరణ ఇలాంటి ఎన్నో పథకాలు ఆయన పెట్టారని ఆయన అన్నారు తిరిగి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు మా పోరాటం ఆగదని ఆయన అన్నారు తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టి రాజేంద్రన్ స్వామిదాస్ పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం నాయకులు బుజ్జి నాయుడు శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేద విజ్ఞానం సైన్స్‌లో నేటితరం అధ్యయనం చేయాలి

## - ఇఓ ధర్మారెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** వేద విజ్ఞానంలోని సైన్స్ నేటి తరం అధ్యయనం చేయాలని టిటిడి ఈవో ధర్మారెడ్డి అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని భౌతిక, రసాయనిక శాస్త్ర శాఖలు ముంబైలోని రేర్ ఎర్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో గురువారం ఎస్వీయూలో ప్రారంభమైన జాతీయ సదస్సుకు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వి యు విద్యార్థి, టిటిడి ఈవో, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయ ఉపకులపతి ధర్మారెడ్డి సభనుద్దేశించి మాట్లాడారు. మన భారతీయ మౌఖిక సాహిత్యమైన వేదాలలో అనేక విషయాలు నిక్షిప్తమై వున్నాయని, ఫిజిక్స్ చదివిన విద్యార్థిగా తనకు వేదాల్లోని వివిధమండలాల్లో చెప్పబడిన సైన్స్ విషయాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయన్నారు. వేద విశ్వవిద్యాలయలంలో ఈ విషయాలపై పరిశోధనలు జరుగుతున్నాయన్నారు.నేటి పరిశోధకులు ఆ దిశగా అడుగుల వేయాలన్నారు.

ఎస్వీ య ఉపకులపతి, సదస్సు ముఖ్య అతిథి ఆచార్య కె రాజారెడ్డి సావనీర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "సైన్స్, టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ రేర్ ఎర్త్స్"(స్టార్స్ 2022)అనే అంశంపై జరుగుతున్న జాతీయ సదస్సుకు ప్రముఖశాస్త్ర వేత్తలు,పారిశ్రామిక వేత్తలు, యువ శాస్త్రవేత్తలు


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న టిటిడి ఈవో ధర్మారెడ్డి

,పరిశోధకులు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలనుంచి చాలా మంది హాజరయ్యారని, మంచి ఫలితాలను సదస్సులో పాల్గొన్న మేధావులు చర్చిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా ప్రణాళికలు నిర్వాహకులు సిద్దంగా వుంచారని తెలిపారు. ఈ సదస్సుకు కన్వీనర్లుగా ఆచార్య రాజగోపాల్ రెడ్డి,ఆచార్య పద్మావతి వ్యవహరించారు. ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఆచార్య దేవప్రసాద్ రాజు,డా?మధుసూధనరెడ్డి బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసులు రెడ్డి,సైంటిస్ట్ యం పి యల్ రెడ్డి ( త్రివేంద్రం), రీసెర్చి డైరెక్టర్ డా ఆర్ గోపాలన్(చెన్నై), ఎస్వీ య ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ చిరుదాన్యాల ప్రదర్శన : కలెక్టర్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా మానవ జీవన ప్రమాణాల స్థాయిని పెంచాలనే ఉద్దేశ్యంతో తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఐక్యరాజ్య సమితి 2022 -23 ఆర్థిక సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుదాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని ఆ మేరకు జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 23న ఉదయం 10.30 గంటలకు చిరుదాన్యాలతో చేసిన వంటల ప్రదర్శన నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ, డ్వామా పరిధిలోని మహిళా సంఘాలు పాల్గొననున్నారని వివరించారు.



**వై.ఎస్.ఆర్. చేయూత రూ.208.89 కోట్లు జమ :** తిరుపతి జిల్లాకు సంబంధించి నవరత్నాలలో బాగంగా వై.ఎస్.ఆర్. చేయూత 3వ విడత అర్హత గలిగిన 45 -60 సంవత్సరాల వయసు గల బి.సి., ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ వర్గాల మహిళా లబ్దిదారులకు ఈ నెల 23న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా కుప్పం నుండి కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేయనున్నారని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లాలో 1, 11, 408 మంది లబ్దిదారులకు రూ.18,750 వంతున మొత్తం రూ.208.89 కోట్లు జమ కానున్నదని, నియోజకవర్గాల వారిగా చంద్రగిరి - 14,270, గూడూరు 19084, నగరి 5590, సత్యవేడు-20012, శ్రీకాళహస్తి - 17116, సూళ్ళూరుపేట 19171, తిరుపతి 7127, వేంకటగిరి 9038 మంది లబ్దిదారులకు జమ చేయనున్నారని వివరించారు.

